కోటంత సంబురం

- మొదటి బోనం గోల్కొండ నుంచే..
- అమ్మవార్లకు మొత్తం తొమ్మిది పూజలు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు



బోనాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు (ఫైల్)



గోల్కొండ కోటపై కొలువుదీరిన అమ్మవారు

గోల్కొండ: బోనాలు అనగానే గుర్తుకు వచ్చేది గోల్కొండ కోట.. భారీ స్థాయిలో నిర్వహణ, కొండపై కొలువుదీరిన ఆలయం, సిగసత్తుల పూనకాలు ఇవన్నీ ప్రత్యేక్షంగా కల్లారా కోట బోనాలలో చూడవచ్చు. తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కోట బోనాలు ప్రతి యేటా పెద్ద స్థాయిలో జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం అప్పటి ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. మొట్టమొదటి సారిగా గోల్కొండ కోటలో కొలువుదీరి ఉన్న జగదాంబిక మహంకాళీ అమ్మవార్ల బోనాలు ప్రారంభం అవుతాయి. పదేళ్ల నుంచి జరుగుతున్న బోనాలకు లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. కుతుబ్‌షాహీ రాజుల కాలం నుంచి కోటలో అమ్మవారిని బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కుతుబ్‌షాహీ రాజుల అనంతరం హైదరాబాద్‌ను పాలించిన అసఫ్‌జాహీ వంశం రాజులు సైతం బోనాల నిర్వహణ పరంపరను కొనసాగించారు.

ఎంతో వైభవంగా..

కుతుబ్‌షాహీ రాజులే కాకుండా అసఫ్‌జాహీ వంశపు నవాబులు సైతం అమ్మవార్లకు బోనాలు నిర్వహించే వారు. ప్రభుత్వం తరఫున అప్పటి నవాబులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రతియేటా బంగారు ఆభరణాలు అమ్మవార్లకు సమర్పించే వారు. దశాబ్దాల నుంచి వస్తున్న పరంపరను ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రభుత్వం సైతం కొనసాగించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అనంతరం ఆనాటి ఉమ్మడి ప్రభుత్వం మంత్రితో అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తెచ్చి సమర్పించే వారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సైతం పట్టు వస్త్రాల సమర్పరణ ఆనవాయితీ కొనసాగుతూ వస్తుంది. భారీ ఊరేగింపుతో అమ్మవార్లకు రాష్ట్ర మంత్రులు అమ్మవారిని పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నారు.

పోతరాజుల విన్యాసాలు ప్రత్యేకం..

అమ్మవారికి బోనాలు అనగానే టక్కున గుర్తుకు వచ్చేది పోతరాజులే. నానాటికి అంతరించిపోతున్న పోతరాజు వ్యవస్థకు నేటికి కొందరు పోతరాజులుగా కొనసాగుతున్నారు. గోల్కొండ కోటపై కొలువుదీరి ఉన్న అమ్మవారికి లంగర్‌హౌస్ నుంచి ఊరేగింపు ప్రారంభం అవుతుంది. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున సాగే ఈ ఊరేగింపులో పోతరాజుల అద్భుత విన్యాసాలు శరీరాన్ని జలగకరింపజేస్తుంది. ఎంతో భక్తితో సిగసత్తుల విన్యాసాలు చూడముచ్చటగా ఉంటాయి. బోనాల ఉత్సవాలు జరిగే రోజుల్లో దూర ప్రాంతాల నుంచి సైతం బోనాలను వీక్షించడానికి వేలాదిగా భక్తులు తరలివస్తారు.

తొమ్మిది పూజలు..

జగదాంబిక మహంకాళీ అమ్మవారిని ప్రతి యేటా ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మొత్తం తొమ్మిది పూజలు జరుగుతాయి. రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈసారి జులై 7వ తేదీ నుంచి బోనాలు ప్రారంభం కానున్నాయి. మొదటి బోనం జులై 7 ఆదివారం, రెండో బోనం జులై 11 గురువారం, మూడో బోనం జులై 14 ఆదివారం, జులై 18 గురువారం నాల్గోవ పూజ, జులై 21 ఆదివారం అయిదవ పూజ, జులై 25 గురువారం 6వ పూజ, జులై 28 ఆదివారం 7వ పూజ, ఆగస్టు 1 గురువారం 8వ పూజ, చివరిదైన 9వ పూజ ఆగస్టు 4వ తేదీ ఆదివారం జరుగుతుంది.

భక్తిశ్రద్ధలతో మైసమ్మ ఆలయ వార్షికోత్సవాలు



అన్న ప్రసాద వితరణలో గాజుల అంజయ్య, రాకేష్ తివారి, పాటిల్ సదానంద్ తదితరులు

చార్మినార్: హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ పునర్ నిర్మాణ 25వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. సిల్లర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా గురువారం పవిత్రోత్సవం, మహాభిషేకం, చండీహోమం, సహస్ర నామ కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈసారి 25వ పునర్ నిర్మాణ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 27 నుంచి రాబోయే 25 రోజుల పాటు అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయం కమిటీ ప్రతినిధులు తెలిపారు. పూజలతో పాటు అన్నప్రసాద వితరణలో భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, మాజీ చైర్మన్ పాటేల్ సదానంద్ యాదవ్, ప్రవీణ్ కుమార్ గౌడ్‌లతో పాటు కమిటీ ప్రతినిధులు నోముల ప్రకాష్ యాదవ్, రాజేష్, మధుసూదన్ యాదవ్, హన్స్‌రాజ్, బుల్లెట్ శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణ కల్చరల్ ఆర్గనైజేషన్ ఫోరం ఏర్పాటు



లోగోను ఆవిష్కరిస్తున్న కేవీ రమణ

నాంపల్లి: కళ కోసం..కళాకారుల కోసం ఓ ప్రత్యేక సంఘం ఏర్పాటైంది. తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం పేరిట ఏర్పాటైన ఈ సంఘం ఆవిష్కరణ మహోత్సవ సభ గురువారం రాత్రి పబ్లిక్‌గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో జరిగింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణ చేతుల మీదుగా ఈ ఫోరం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీ రమణ కళలు, కళాకారుల గురించి మాట్లాడారు. కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ మాట్లాడుతూ..ఈరోజు కళలు, కళాకారులు బతుకుతున్నాయంటే, వీటన్నింటికీ కారణం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవీ రమణ తోడ్పాటేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో లిటిల్ మ్యుజీషియన్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ కె.రామాచారి, ప్రముఖ సినీ నేపథ్య గాయని విజయలక్ష్మి, సురేఖా మూర్తి, వినోద్‌బాబు, నిర్వాహకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బోనాలకు ఏర్పాట్లు చేయాలని వినతి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎడ్ల పండరీనాథ్ తదితరులు

చాంద్రాయణగుట్ట: రాబోయే బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాల వద్ద సదుపాయాలు కల్పించాలని బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ ఎడ్ల పండరీనాథ్ కోరారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని ఆలయాల వద్ద సీసీ రోడ్లు, ఆలయాలకు రంగులు, విద్యుద్దీపాలంకరణలు, ఎల్ఈడీ దీపాలు కూడా ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాదరి చంద్రశేఖర్, నాయకులు మధుసూదన్, లక్ష్మణ్, రవి, మస్కు వేణు, ఫజల్, బాలాజీ, నరేష్ పాల్గొన్నారు.

గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో 'స్వచ్ఛ భారత్'



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న డాక్టర్ మజహరుల్లా తదితరులు

గోల్కొండ: ఆసుపత్రికి వచ్చేరోగుల కోసం స్వచ్ఛమైన పరిసరాలు అందించడమే తమ లక్ష్యమని గోల్కొండ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ మహ్మద్ మజహరుల్లా అన్నారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ ఆసుపత్రికి ఇక్కడ ఉన్న వివిధ రకాల చెట్లు ఆసుపత్రికి వచ్చే రోగులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయని ఆయన అన్నారు. పలు ఔషధ మొక్కలు కూడా నాటామని అవి కూడా రోగులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయన్నారు. ఆసుపత్రి ప్రాంగణంతో పాటు ఆసుపత్రిలోని ఓపీ వార్డు, ఇన్ పేషంట్ వార్డు, ఓపీ రిజిస్ట్రేషన్ విభాగాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వినాయక్‌రావు, గైనకాలజిస్టు డాక్టర్ అఫ్సా, డాక్టర్ తస్నీమ్‌మెహర్ తదితరులున్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందాలి: ఎమ్మెల్యే కౌసర్



జలమండలి డీజీఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గోల్కొండ: ప్రతి ఇంటికి తాగునీరు అందాలని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన టోలిచౌకీ, ఎండిలైన్స్, అక్బర్‌పురా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం టోలిచౌకీ వద్ద జలమండలి డీజీఎంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానల్‌నగర్, టోలిచౌకీ డివిజన్ల నుంచి తాగునీరు అందడం లేదని తనకు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ ఫిర్యాదు అందిన వెంటనే తాను నల్లాలో నీరు వచ్చే సమయంలో ఆయా బస్తీల్లో పర్యటించానని ఎన్నో నల్లాల్లో చుక్క నీరు రావడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. జలమండలి సాంకేతిక సిబ్బందిని ఫిర్యాదులు అందిన చోట పర్యటించి తాగునీటి పైపులైన్‌లను పరిశీలించాలని ఆయన కోరారు. ప్రమాదంలో కాలుకు ఫ్యాక్చర్ అయి కూడా విధులు నిర్వహిస్తున్న జలమండలి డీజీఎం ఖాజా జవహర్‌ఆలీ పనితీరును ఆయన ప్రశంసించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్‌తో పాటు మజ్లిస్ హారూన్‌ఫరాన్ తదితరులున్నారు.

తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యమివ్వాలి



శ్యామలరావును కలిసిన పోల్కం శ్రీనివాస్

అబిడ్స్: తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ అధికారులు తగిన ప్రాధాన్యమివ్వాలని టీపీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. కొన్ని రోజులుగా తెలంగాణలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల సిఫారస్ లెటర్లకు టీటీడీ అధికారులు సరైన ప్రాధాన్యమివ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును కలిసి టీటీడీ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈఓ శ్యామలరావు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇక ముందు తెలంగాణ ప్రజా ప్రతినిధులందరికీ ప్రతి సిఫారస్ లెటర్‌కు ప్రాధాన్యత ఇస్తామని శ్యామలరావు వివరించినట్లు పోల్కం శ్రీనివాస్ వెల్లడించారు. టీటీడీ అధికారుల తీరుపై ఇటీవలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు తాను ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

దారిదోపిడీ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్

సుల్తాన్‌బజార్: దారిదోపిడీ కేసులో పరారీలో ఉండి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన ఓ పాత నేరస్థుడైన ఘరాన దొంగను సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుల్తాన్‌బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ చారి వివరాలు వెల్లడించారు. గత నెల 19న మందులు కొనుగోలు చేసేందుకు వచ్చిన మహ్మద్ ఫిరోజ్‌పై నిజామబాద్‌కు చెందిన నాగరాజు (34), మహ్మద్ షా నవాజ్, సిద్దు దంఘర్ దాడిచేశారు. అతని వద్ద ఉన్న రూ.8,500 వేలను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు షా నవాజ్, సిద్దును అరెస్టు చేయడంతో ప్రధాన నిందితుడైన నాగరాజు పరారయ్యాడు. గురువారం నాగరాజు కోఠి ప్రాంతంలో సంచరిస్తుండడంతో క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద రూ.2500 వేల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. నాగరాజు 2012 నుంచి నేర ప్రవృత్తిని ఎంచుకుని ఒక హత్యాయత్నం, వివిధ దొంగతనాలలో పాలుపంచుకున్నాడని తెలిపారు. ఇతనిపై అఫ్జల్‌గంజ్, మలకపేట్ పోలీస్‌స్టేషన్లలో ఒక హత్యాయత్నం కేసులతో పాలు చోరీ కేసులు నమోదయ్యాయని వివరించారు. ఈ కేసును ఛేదించిన క్రైమ్ సిబ్బంది సందీప్, సాయిలు, రవీందర్, చైతన్యను ఏసీపీ శంకర్ అభినందించారు.

కోట మైసమ్మ ఆలయ అధ్యక్షుడిగా బాబురాజా



చార్మినార్: అలీజాలోని కోట మైసమ్మ అమ్మవారికి ఈసారి బోనాల జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాయికోట్ బాబు రాజా తెలిపారు. ఈసారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తనతో పాటు కమిటీ ఏర్పడిందన్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా కె.రాజ్‌కుమార్, ఎ.యాదగిరి యాదవ్, కోశాధికారిగా ప్యారసాని వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కె.అశోక్ యాదవ్, కార్యదర్శిగా ఎస్.విజయ్ గౌడ్ తదితరులు నియమితులయ్యారని బాబురాజ్ తెలిపారు.

నియామకం



ఆదర్ల మహేష్

గౌలిపురా: నల్లపోచమ్మ ఆలయ అధ్యక్షుడిగా ఆదర్ల మహేష్ ఎన్నికయ్యారు. ఆలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆదర్ల మహేష్, ఉపాధ్యక్షులుగా డోంకి యాదగిరి, పి.ఇమానియన్, పి.రామ్మూర్తి, కె.దేవేందర్, ఎం.కుమార్, కె.సురేందర్, ప్రభాకర్, చంద్రశేఖర్, చిరంజీవి, కుమార్, కార్యదర్శిగా జి.పి.సురేష్ కుమార్ ఎన్నికయ్యారు.

హోంగార్డుతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

యాకుత్‌పురా: హోంగార్డుతో దురుసుగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి న్యాయస్థానం రెండు రోజులు జైలు శిక్ష విధించిందని గురువారం మీర్‌చౌక్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నయీముద్దీన్ తెలిపారు. వివరాల ప్రకారం..మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హోంగార్డు షేర్‌ఖాన్ ఈనెలా 25న ఉదయం పురానీ హవేలీలో విధులు నిర్వహిస్తున్నాడు. ట్రాఫిక్ ఉల్లఘించిన వాహనదారుల ఫొటోలు అప్‌లోడ్ చేస్తుండగా పాతబస్తీకి చెందిన అబ్దుల్ హక్ అలీం తన ఫొటో తొలగించాలంటూ హోంగార్డు షేర్‌ఖాన్‌తో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించాడు. దీనిపై బాధితుడు షేర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మీర్‌చౌక్ పోలీసులు అబ్దుల్ హక్ అలీంను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం అతనికి రెండు రోజులు జైలు శిక్ష విధించింది.

బీఆర్ఎస్ యువ నాయకుడి హఠాన్మరణం



దిలీప్ కుమార్ (ఫైల్)

చాంద్రాయణగుట్ట: చాంద్రాయగుట్ట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి రాసం దిలీప్ కుమార్(30) గురువారం హఠాన్మరణం చెందారు. జంగమ్మెట్‌కు చెందిన దిలీప్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉదయం ఛాతిలో నొప్పిగా ఉండడంతో కుటుంబసభ్యులు అతన్ని ఒవైసీ ఆసుపత్రికి తరలించగా, కాసేపటికే మృతి చెందినట్లు వైద్యులు తేల్చారు. విషయం తెలుసుకున్న టీఎస్ఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు, బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి, సీనియర్ నాయకులు జమ్మిచెట్టు రాజు, ఆకుల శ్రీనివాస్, బాల్‌రాజ్, నరేష్, రాంసింగ్ స్వరూప నాయక్, చెన్నయ్యగారి సరిత, గిరిధర్ నాయక్‌లు ఆయనకు నివాళులర్పించారు. శనివారం అంత్యక్రియలు జరుగనున్నాయి. మృతుడు అవివాహితుడు.

ముగిసిన ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



రాజేశ్వర్‌రావును సన్మానిస్తున్న ఆలయ ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాసచారి

దూద్‌బౌలి: దూద్‌బౌలిలోని సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామి, సీతారామ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానముల 17వ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు పూజలను పురస్కరించుకుని మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాస చారి, ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శర్మ, ధార్మిక సలహాదారులు చల్లా మల్లికార్జున శర్మ తదితరులు ఆయల మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వ ఆసుపత్రికి విరాళం



సుల్తాన్‌బజార్: కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఏబీఎస్.రావు ఆడిటోరియంలో ఎన్‌టీపీసీ సౌత్ రీజియన్ హెడ్‌క్వార్టర్ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ పాణిగ్రమి, డీజీఎం బద్రుద్దీన్ అన్సారి, మేనేజర్ ప్రియాంక తదితరులు రూ.9.47 లక్షల విలువ చేసే పేద రోగుల సౌకర్యార్థం ఉపయోగపడే పరికరాలను విరాళంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్‌కు అందజేశారు. అనంతరం వారిని సూపరింటెండెంట్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓపీ డాక్టర్ జయ మనోహరి, ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడీ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్, కేవీ.ఎస్.దుర్గాప్రసాద్, డాక్టర్ రవిశంకర్ ప్రజాపతి, ప్రొఫెసర్ అండ్ అనస్థీషియా డాక్టర్ కె.ఉమా, డాక్టర్ వీణ, నర్సింగ్ ఆఫీసర్స్ స్వర్ణలత, పుష్పాలత, కేజియా, మాధవి, సరిత, మరియ, రవి, మధు, రజిని పాల్గొన్నారు.

పరిశుభ్రత ఆవశ్యకతను ప్రతిఒక్కరూ గుర్తించాలి



లక్డీకాపూల్: పరిశుభ్రత ఆవశ్యకతను ప్రతిఒక్కరూ గుర్తించాలని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఓ) హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి.సతీష్ అన్నారు. మాసబ్ ట్యాంక్‌లోని చాచా నెహ్రూ పార్క్‌లో గురువారం ఎన్ఎస్ఎస్ఓ, కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ (ఎంఓఎస్‌పీఐ) సంయుక్తంగా స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు పరిశుభ్రతను పాటించేలా చేయడం స్వచ్ఛత అభియాన్ లక్ష్యమన్నారు. ఈ మిషన్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో సాగుతున్నామన్నారు. నిత్య జీవితంలో పరిశుభ్రత ప్రాముఖ్యతను నొక్కి చెపుతూ ప్రతిఒక్కరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి శుభ్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ డైరెక్టర్ శివపార్వతి రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ జయరాం, సీనియర్ స్టాటిస్టికల్ అధికారులు గురుస్వామి, రమేష్, విజయ, ప్రమోద్ పాల్గొన్నారు.

బ్యాగుల ఎగ్జిబిషన్ పొడిగింపు



ఇలియాస్ బుకారీ

చార్మినార్: మదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్ షో రూంలో కొనసాగుతున్న ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను మరో నెల రోజుల పాటు పొడిగించినట్లు మహ్మద్ క్యాప్ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఇలియాస్ బుకారీ తెలిపారు. ఆయన గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..వైల్డ్ క్రాఫ్ట్, అమెరికన్ టూరిస్టర్, సఫారీ బ్రాండెడ్ కంపెనీ బ్యాగులు ఖరీదు చేస్తే ఒక ఇంపోర్టెడ్ వాటర్ బాటిల్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఎఫ్‌బీ ఫ్యాషన్, అర్రైవల్ టూరిస్టు, లివియా, లిబర్టీ, వీఐపీ స్కై బ్యాగ్, క్లాసిక్ తదితర బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నాణ్యతతో కూడిన తక్కువ బరువు గల బ్యాగులతో పాటు విరాట్ కోహ్లి వినియోగిస్తున్న అమెరికన్ టూరిస్టర్ బ్రాండెడ్ బ్యాగ్‌లు, సినీనటుడు వరుణ్ ధావన్ వినియోగిస్తున్న అమెరికన్ టూరిస్టు, స్కై బ్యాగ్ తదితర బ్రాండెడ్ కంపెనీల బ్యాగ్‌లపై డిస్కౌంట్ ఉందన్నారు. తాము రూపొందించిన అతి తక్కువ బరువు గల బ్యాగులు రేయిన్ గార్డ్ (వర్షానికి తడవు)గా కూడా పని చేస్తాయన్నారు.

పాత నేరస్తుడి అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

అబిడ్స్: పాత నేరస్తుడిని అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి అతని చోరీ చేసిన 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 20న అబిడ్స్‌లోని గ్రాండ్ హోటల్ ముందు నిలిపి ఉంచిన హోండా యాక్టివాను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వాహన యజమాని అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సీఐ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ బృందం సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని గుర్తించారు. పాత నేరస్తుడు నగరంలోని సుమారు 13 పోలీస్ స్టేషన్లలో ద్విచక్ర వాహనాలు దొంగిలించిన కేసుల్లో ప్రధాన నిందితుడైన మహ్మద్ సలీమ్‌ను గురువారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని గురువారం సాయంత్రం రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు బోనాల ఏర్పాట్లపై డీసీపీ సమీక్ష

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై చర్చించేందుకు ఈనెల 28న శుక్రవారం ఉదయం 10 గంటలకు పురానీహవేలీలోని దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో సమావేశం జరుగనుందని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. డీసీపీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో సంబంధిత ఏసీపీతో పాటు సీఐలు, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొననున్నారన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



కృష్ణ ఆదిత్యను సన్మానిస్తున్న పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు

విజయనగర్‌కాలనీ: వృత్తి విద్య కోర్సులలో శిక్షణ పొందే విద్యార్థులతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని ఉపాధి శిక్షణ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు అన్నారు. విజయనగర్‌కాలనీలోని శాంతినగర్ ప్రభుత్వ ఐటీఐలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వృత్తి విద్య కోర్సులకు పెద్దపీట వేసే ఐటీఐలలో చేరే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధి శిక్షణశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ ఆదిత్యను కలిసి ఘనంగా సత్కరించారు. ఐటీఐలను మరింతగా బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు. ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన పదోన్నతులు, ఖాళీల భర్తీ, ఐటీఐలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అపరిష్కృత సమస్యల పరిష్కారానికి నూతన డైరెక్టర్ తనవంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సీతారాముల, వెంకటేశ్వరరావు, కృష్ణయాదవ్, చంద్రశేఖర్, కార్తీక్, రామానందం తదితరులు పాల్గొన్నారు.

గౌలిపురాను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి

గౌలిపురా: గౌలిపురాను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి అన్నారు. డివిజన్‌లోని ఆలె నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ పక్క వీధిలో రూ.8.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ రహదారి శిథిలావస్థకు చేరుకొని రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు అమస్, సత్యనారాయణ, పుషాల్, నర్సింగ్, గిరి, బీజేపీ నాయకులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, పాగ రాజేశ్వర్, మోకాళ్ల వెంకటేష్, రఘుకాంత్, జమాల్‌పూర్ అశోక్, జి.వికాస్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఆశీష్‌కుమార్ యాదవ్



అబిడ్స్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ కలిశారు. గురువారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను వివరించారు. ఆశీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఏడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడుతుందన్నారు. గతంలో పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను దగా చేస్తుందన్నారు.


నాలా పనుల పరిశీలన



నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్

యాకుత్‌పురా: రెయిన్ బజార్ డివిజన్‌లో గురువారం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్‌తో కలిసి నాలా పనులను పరిశీలించారు. యక్రరఫ్ నగర్, మదీనానగర్, ఎస్ఆర్టీ కాలనీ, ఇమాం బాడా ప్రాంతాల్లో కొనసాగుతున్న నాలా అభివృద్ధి పనులను పరిశీలించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. రానున్న భారీ వర్షాలకు స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



వివరాలు వెల్లడిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: అక్రమాలకు పాల్పడుతున్న జీహెచ్ఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతీకు గురువారం ఆయన మెమోరాండం అందజేశారు. అనంతరం ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ..కోఠి కామత్ హోటల్ పక్కన ఉన్న జీహెచ్ఎంసీ షాపుల టెండర్ల అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుధంగా జీహెచ్ఎంసీ అధికారులు షాపులకు టెండర్ల ప్రక్రియ నిర్వహించారన్నారు. తన వద్ద అధికారుల అక్రమాలపై అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అదే విధంగా గోషామహల్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నోటు పుస్తకాల పంపిణీ

గౌలిపురా: గౌలిపురా ఆరె కటిక (సూర్యవంశీ) సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఈ నెల 29న నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు యశ్వంత్ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. స్థానికులు సంఘ నాయకుల ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేస్తామన్నారు.